క్లుప్తంగా

జగనన్న విద్యాకానుక భేష్

గుమ్మఘట్ట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న విద్యాకానుక కిట్లు నాణ్యతగా ఉన్నాయని జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, జేవీకే ప్రత్యేకాధికారి మహమ్మద్ రఫీ అన్నారు. మండల కేంద్రంలోని జగనన్న విద్యాకానుక కిట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జూన్ 1 నుంచి పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, బ్యాగులు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం



చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గుమ్మఘట్ట: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మంజునాథ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమరావతి సీఆర్డీ పరిధిలో 51మంది నిరుపేదలకు ఇళ్లపట్టాలను పంపిణీ చేసేందుకు శ్రీకారం చుడితే చంద్రబాబు ఒక సెంటు స్థలంలో సమాధులు కట్టుకోవాలా? అని వ్యాఖ్యానించడం దుర్మార్గమన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలే సమాధి కడతారని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచులు కోట్ల ఉమేష్, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ చిత్రశేఖరప్ప, బేలోడు రామాంజనేయులు, గంధవీడి తిప్పేస్వామి, హంపన్న, హనుమంతరెడ్డి, వీరారెడ్డి, కిష్ట, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

వజ్రకరూరు: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో ఎంపీపీ రమావత్‌దేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ అధికారులు ,ప్రజాప్రతినిధు లు సమన్వయంతో, పనిచేస్తే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యాలను అందుకోవచ్చన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీఓ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, సర్పంచులు మోనాలిసా, మల్లెల జగదీష్, కమలమ్మ, జయేంద్ర రెడ్డి, మూరిన్ని లక్ష్మీదేవి, శివాజీనాయక్, తిరుపాల్‌యాదవ్, ఇందిరమ్మ, లక్ష్మయ్య, కురుబ తిరకమ్మ, బాల్యం సుంకులమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు ఫిరోజ్‌బాబు, నాగలక్ష్మి, ఈశ్వరమ్మ, పెన్నహోబిలం, పాపన్న, మునయ్య, అధికారులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

రాయదుర్గం రూరల్: సరుకుల పంపిణీ అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ మారుతి హెచ్చరించారు. స్థానిక తన చాంబర్‌లో సీఎస్ డీటీ సుదర్శనాచారి తో కలసి శుక్రవారం చౌకధాన్యపు డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో స్టాకిస్ట్ సుధాకర్, ఆర్ఐ జీవన్ పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత



మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి

బెళుగుప్ప: బాల్య వివాహాలు జరగకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణదుర్గం సెక్టార్ సీడీపీఓ లక్ష్మి ప్రసన్న అధ్యక్షతన బాల్య వివాహాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎంపీపీ పెద్దన్న, తహసీల్దార్ ఈశ్వరయ్యశెట్టి, ఎంపీడీఓ యాదవేంద్ర, ఎస్ఐ రామకృష్ణయ్యలతో కలసి ఐసీడీఎస్ పీడీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహం జరిపించాలన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రియాంక, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కాశింబీ, పంచాయతీ సెక్రటరీలు, అంగన్‌వాడీ వర్కర్‌లు, సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

సంక్షేమ వారధులు వలంటీర్లు

- వలంటీర్లకు వందనం కార్యక్రమంలో మంత్రి కేవీ ఉషశ్రీచరణ్, ఎమ్మెల్సీ మంగమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



కళ్యాణదుర్గం: వలంటీర్లను సత్కరిస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్, ఎమ్మెల్సీ మంగమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య



వజ్రకరూరు: వలంటీర్లను సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

కళ్యాణదుర్గం: ప్రతి ఇంటికీ సంక్షేమం అందించడం వలంటీర్ వ్యవస్థతోనే సాధ్యమైందని...దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ క్యాలెండర్‌తో పనిచేసే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో శుక్రవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మంత్రితోపాటు ఎమ్మెల్సీ మంగమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యలు హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి మానసపుత్రిక సచివాలయ వ్యవస్థ అని కొనియాడారు.కులమతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఒక వైపు అభివృద్ధి...మరోవైపు సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. వలంటీర్లను చూస్తే చంద్రబాబుకు అసూయ పుడుతుందన్నారు. అందుకే టీడీపీ అధికారంలోకి వస్తే వలంటీర్ వ్యవస్థను రద్దు చేస్తామంటున్నారన్నారు. పేదలకు జగనన్న ప్రభుత్వం పంపిణీ చేసిన ఇంటి స్థలాలు సమాధులు కట్టుకునేందుకు కూడా పనికిరావంటూ చంద్రబాబు వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం పార్టీలు ఏకమైనా రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ సింగిల్‌గా పోటీ చేసి సత్తా చాటుతుందని మంత్రి స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో వలంటీర్లు మరింత బాధ్యతతో పనిచేసి మరోసారి అత్యధిక మెజార్టీతో వైఎస్సార్‌సీపీని గెలిపించి, సీఎం జగనన్నను మరో ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా వలంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులతో పాటు సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు, ఎంపీపీ మారుతమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, వైస్ ఎంపీపీ కాంతమ్మ, కుందుర్పి మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, డీఎల్‌డీఓ శంకర్, కౌన్సిలర్లు అర్చన, లక్ష్మన్న, నాయకులు సుధీర్, తిరుమల వెంకటేశులు, భట్టువానిపల్లి అంజి, పెరుగుపాళ్యం తిమ్మరాజు, రాము, బిక్కి నాగలక్ష్మితో పాటు ఐదు మండలాల ఎంపీడీఓలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఎం జగన్ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

వజ్రకరూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డి వలంటీర్లపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గ్రామవలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ముందుగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి గ్రామ వలంటీర్లు, ప్రజాప్రతినిధులతో కలిసి మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్షీరాభిషేకంనిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగింటకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కుయుక్తులు పన్నుతున్నారని, వారి కుయుక్తులను వలంటీర్లు తిప్పికొట్టాలన్నారు. నారా లోకేష్ పాదయాత్రలో ప్రజలకు ఏంచేస్తా మో చెప్పకుండా రెచ్చగొట్టేలా మాట్లాడుతూ, వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. టీడీపీ పాలనలో నీరు–చెట్టు పేరుతో దోపిడీచేశారని, స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో రూ.వందలకోట్లు దోచుకున్నారన్నారు. తెలుగుదేశం ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా ఉరవకొండ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. అనంతరం వారు వలంటీర్లను సన్మానించి పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, సర్పంచు మోనాలిసా, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, బీసీ సెల్ కార్యదర్శి వశికెర రమేష్, ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, ఉపసర్పంచు మధురెడ్డి, ఆదర్శ పాఠశాల చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ అనిల్‌కుమార్, సర్పంచులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

29న మున్సిపల్ సమావేశం

రాయదుర్గంటౌన్: స్థానిక పురపాలకసంఘంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం ఉదయం 10.30 గంటలకు కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో పట్టణంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రజా సమస్యలపై చర్చిస్తామన్నారు. కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు, విభాగాల వారిగా అధికారులు హాజరు కావాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కుందుర్పి: మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల మరమ్మతుల నిమిత్తం ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ జయకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

ఆటో బోల్తా

- నలుగురికి గాయాలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని బీటీపీ రోడ్డు హైవేపై జరిగిన ప్రమాదంలో నలుగురు హమాలీలకు తీవ్ర గాయాలైన ఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. రాయదుర్గం నుంచి సరిహద్దు కర్ణాటకలోని హనగల్‌కు టాటా ఏస్ వాహనంలో గ్రానైట్ బండలను తీసుకెళ్లి అక్కడ అన్‌లోడ్ చేసి తిరిగి రాయదుర్గానికి వస్తుండగా.. ఖబరస్థాన్ సమీపంలో డివైడర్‌ను ఢీకొని వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో హమాలీలు దుగ్గన్న(30), కృష్ణ(32), శివాజీ(32)కు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. గోవిందు, డ్రైవర్ రమేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. దుగ్గన్న పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

నేటి కార్యక్రమాలు

'గడప గడపకూ మన ప్రభుత్వం'

శెట్టూరు: మండల కేంద్రంలో శనివారం రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ లక్ష్మీదేవి శుక్రవారం తెలిపారు. అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆమె కోరారు.

కంబదూరు: మండలంలోని మేళ్లకుంట, రాళ్లపల్లిలో శనివారం సాయంత్రం 4 గంటలకు మంత్రి ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

మండల సమావేశం

బొమ్మనహాళ్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ యు. పద్మ, ఎంపీడీఓ షకీలాబేగం ఓ ప్రకటనలో తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని వారు కోరారు.

వలంటీర్లకు సన్మానం

రాయదుర్గం రూరల్: మండలంలోని వలంటీర్లను సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పత్రాలు, ప్రోత్సాహక బహుమతులతో సన్మానిస్తున్నట్లు ఎంపీడీఓ కొండయ్య శుక్రవారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు జరిగే వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్ లు , పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు , పార్టీ శ్రేణులు, వలంటీర్లు హాజరు కావాలని ఆయన కోరారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

గుమ్మఘట్ట: మండలవ్యాప్తంగా ఉపాధి పథకంలో జరిగిన పనులపై ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో శనివారం ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు శుక్రవరాం తెలిపారు. 2022 మే నుంచి 2023 మే వరకూ జరిగిన 749 పనుల కోసం రూ.9 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. వీటిపై సామాజిక తనిఖీ బృందం ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.సామాజిక తనిఖీబృందం గుర్తించిన అంశాలపై ప్రజావేదికలో బహిర్గతం చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, కూలీలు, ప్రజలు అధికారులు హాజరు కావాలన్నారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ భూస్థాపితం



బొమ్మనహాళ్: దర్గాహొన్నూరులో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



కంబదూరు: లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మంత్రి ఉషశ్రీచరణ్

బొమ్మనహాళ్: వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దర్గాహొన్నూరులో రెండో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. విప్ ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ పథకాలు అందుతున్నాయంటూ లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. పింఛన్లను ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్నారంటూ వృద్ధులు సంతోషంగా చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిరకాలం సీఎంగా ఉండాలంటూ ఆశీర్వదించారు. అనంతరం విప్‌మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నిక కుట్రలు పన్నినా.. లోకేష్ ఎన్ని పాదయాత్రలు చేసినా ఒరిగేదేమి లేదన్నారు. ప్రజలు టీడీపీని నమ్మే పరిస్థితి లేదన్నారు. పార్టీలన్నీ ఏకమై వచ్చినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలు తమ పార్టీకి విజయాన్ని తెచ్చి పెడతాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షకీలాబేగం, జెడ్పీటీసీ సభ్యురాలు నీలవేణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీలు నాగరత్నమ్మ, రమేష్, సర్పంచ్ శంకుతలమ్మ, ఎంపీటీసీ రామకృష్ణ, కోఆప్షన్ మెంబర్ మాబుసాబ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వన్నల్లి రామాంజనేయులు, మనోహర్‌శెట్టి ఆనంద్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, రమేష్, నుంకేష్, బడిగే వన్నూరుస్వామి, జలేందర్ ,కోటేశ్వరరెడ్డి, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

శెట్టూరు: గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా జగనన్న ప్రభుత్వం ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందజేసిందని స్త్రీ, శిశుసంక్షేమశాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని యాదవపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ టి.తిమ్మరాజమ్మ, ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ, సచివాలయ కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు, మండల మాజీ కన్వీనర్ సోమనాథ రెడ్డి తదితరులు మంత్రికి గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. చంద్రబాబును నమ్మితే మోసపోవడం తప్పదన్నారు. ప్రజారంజకపాలన సాగిస్తున్న జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. యాదవపురంలో అవసరమైన సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, కన్వీనర్ శివన్న, నాయకులు హరినాథ రెడ్డి, బొమ్మజ్జి రమేష్, రామకృష్ణ, ముత్యాలు, శ్యామ్, వీరభద్రప్ప, బోయ రామాంజనేయులు, గోపి, నాగేంద్ర, కిష్టప్ప, డీసెంట్ దాదా, మహ్మద్ వలీ, రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు

కంబదూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా విప్లవాత్మక సంస్కరణలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పి.వెంకటంపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి,జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నూతిమడుగు రామ్మోహన్, సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్, వైస్ ఎంపీపీ తిమ్మరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, నాయకులు లోకనాథ్‌రెడ్డి, కాశిరెడ్డి, బొట్టవానిపల్లి అంజి, గోవిందప్ప, ఎంపీటీసీలు మారెన్న, ఈరన్న, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే భవిష్యత్ తరాలకు ఉపయుక్తం



రాయదుర్గం పట్టణంలో రీసర్వేను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గంటౌన్: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కార్యక్రమంతో భూములకు శాశ్వత రక్షణ కలగడమే కాకుండా భవిష్యత్ తరాలకు ఉపయుక్తమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. రీ సర్వే ఫలాలు అర్హులైన యజమానులకు సంపూర్ణంగా అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాయదుర్గం పట్టణంలో భూముల రీసర్వే ప్రక్రియకు అధునాతన డ్రోన్ పరికరంతో శుక్రవారం విప్ ప్రారంభించారు. విప్‌తోపాటు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, టీపీవో మారుతీప్రసాద్, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది హాజరు కాగా పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో పూజలు చేసి సర్వేను ప్రారంభించారు. ఏరో డైన్ సంస్థ గుర్తించిన 120 పాయింట్లలో మే 9 వరకు సర్వే ప్రక్రియ జరుగుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు డిష్ గోవిందు, పెద్ద వన్నూరుస్వామి, గోవిందరాజులు, ఫకృద్దీన్, డిప్యూటీ తహశీల్దార్ రఘు, వార్డు ఇన్‌చార్జ్ గంగాధర్, సర్వేయర్ మారెప్ప, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

రాయదుర్గం రూరల్: మండలంలోని మల్లాపురం పరిధిలో 1.20 ఎకరాల్లో రూ.1.75 కోట్లతో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. విద్యుత్ శాఖ ఈఈ శేషాద్రి శేఖర్, కన్‌స్ట్రక్చర్ ఏడీ మహేష్ కుమార్ , ఏఈ బాలచంద్ర, తహసీల్దార్ మారుతి , వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాస్ యాదవ్, వలిభాష, పార్టీ పట్టణ కన్వీనర్ ముస్తాక్ తో కలిసి ఆయన భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. విప్ మాట్లాడుతూ సమస్య వివరించగానే పీఎఫ్‌సీ ద్వారా నిధులు కేటాయించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పొరాళు గోవిందరాజులు, వన్నూరుస్వామి, డిష్ గోవిందు, షబ్బీర్ , వార్డు ఇంచార్జులు గోరంట్ల సత్తి, గోల్డ్ ఇస్మాయిల్, నాయకులు ఓబ నాగరాజు, పవన్ కుమార్, మెచ్చిరి చంద్ర, కణేకల్లు పీఏసీఎస్ మాజీ చేర్మెన్ మారెంపల్లి మారెన్న, మారెంపల్లి నాగరాజు, విద్యుత్ , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వేతనం రూ.272 పడేలా పనులు కల్పించాలి

బొమ్మనహాళ్: ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు దినసరి వేతనం కనీసం రూ.272 పడేలా పనులు కల్పించాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మండల అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని దర్గాహొన్నూరు, గోవిందవాడ గ్రామాల్లో ఉపాధి హామీ పనులను విప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కాలవా.. ప్రజల ఇబ్బందులు పట్టవా?



టీడీపీ నాయకుడి కబ్జా వీడియోను ఎల్ఈడీపై ప్రదర్శిస్తున్న విప్ కాపు

రాయదుర్గం: దొంగలు.. దొంగలు ఏకమై.. ఊర్లకు, ఊర్లు పంచుకు తిన్నట్టు టీడీపీ హయాంలో పచ్చదొంగల ముఠా కూడా ఊరూరా కబ్జాలు, దోపిడీలు, అరాచకాలకు పాల్పడ్డారని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా బొమ్మనహాళ్ మండలం దర్గాహొన్నూరులో టీడీపీ నాయకుడు రోడ్డును కబ్జాచేసిన దృశ్యాలను ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్లే చేసి వివరించారు. అనంతరం విప్ మాట్లాడారు.. టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు అండతోనే దర్గా చుట్టూ విలువైన ప్రభుత్వ స్థలాలను గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధి కబ్జాచేసి విక్రయించాడన్నారు. ఆ స్థలంలో ఇల్లు కట్టుకున్న మరో టీడీపీ నాయకుడు డ్రైనేజీని ఆక్రమించుకుని హోటల్ నిర్వహణ చేపట్టాడన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్లిన తన వద్ద గ్రామస్తులు కబ్జా విషయంపై ఆవేదన చెందారన్నారు. చక్కదిద్దేలా అధికారులు ప్రయత్నిస్తే ఆక్రమణదారుడికి మద్దతుగా కాలవ మాట్లాడం సిగ్గుచేటన్నారు. మాల్యం– రూపనగుడి క్రాస్ ప్రధాన రహదారితో పాటు పవిత్ర దర్గాకు వెళ్లేందుకు భక్తులు దిగే బస్‌షెల్టర్ కూడా అదే ప్రాంతం కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పచ్చకుక్కల కబ్జాలను సమర్థించుకోవడానికి ప్రజలందరినీ ఇబ్బందుల పాలు చేయడానికి సిద్ధంగా ఉన్నావా.. అని కాలవను ప్రశ్నించారు. కులమతాలు, పార్టీలు చూడకుండా ఆఖరకు టీడీపీకి ఓటేసిన వారి ఇంటికే సంక్షేమ పథకాలు చేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదని విప్ కాపు కొనియాడారు. అలాంటిది విపక్ష ఎక్కడా చూపమో చెప్పాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలీబాషా, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, పట్టణ కౌన్సిర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

రాయదుర్గం రూరల్: మండలంలో వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ కొండయ్య శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని 74 ఉడేగోళం 15వ క్లస్టర్‌లో ఎస్సీ జనరల్ 1 పోస్టు, ఆవులదట్ల క్లస్టర్ 3లో బీసీ మహిళ, క్లస్టర్ 7లో ఎస్టీ మహిళ, క్లస్టర్ 8లో బీసీ జనరల్ మొత్తం మూడు పోస్టులు, పల్లేపల్లి గ్రామంలో క్లస్టర్ 1లో బీసీ జనరల్ 1 పోస్టు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత, సామాజిక సేవపై ఆసక్తి ఉన్నవారు ఈనెల 28 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. 29వ తేదీ దరఖాస్తుల పరిశీలన, 30 ,31వ తేదీల్లో ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

నివాళి

కంబదూరు: మండలంలోని రాళ్ల అనంతపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కురుబ శ్రీనివాసులు(55)అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ శుక్రవారం రాళ్ల అనంతపురం గ్రామానికి వెళ్లి శీనప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.మంత్రి మాట్లాడుతూ శీనప్ప కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మంత్రి వెంట పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

'రైతు రాజ్యం' కార్యాలయం ప్రారంభం

శెట్టూరు: మండల కేంద్రంలో రైతు రాజ్యం ఫార్మర్ ప్రొడ్యూర్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయాన్ని మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ ప్రారంభించారు. ఎంసీఎల్ (మీరా క్లీన్ ఫ్యూయల్స్ లిమిటెడ్) కంపెనీ ద్వారా సంస్థ తాలుకా కార్యాలయాన్ని మంత్రి శుక్రవారం ప్రారంభించారు. రైతు రాజ్యం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, మేనేజర్ రామోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానికంగా కార్యాలయం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మెన్ తిమ్మరాజమ్మ, ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ, సచివాలయ మండల కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు, మండల మాజీకన్వీనర్ సోమనాథ రెడ్డి, నాయకులు హరినాథ రెడ్డి, రాజశేఖర్ రెడి పాల్గొన్నారు.

రీసర్వేతో భూసమస్యలకు పరిష్కారం

కూడేరు: 'జగనన్న భూ రీసర్వే'తో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ సక్సెనా అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంఎంహళ్లి, తిమ్మాపురం రెవెన్యూ గ్రామాల్లో త్వరలో చేపట్టనున్న రీసర్వే కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, సర్పంచులు హనుమంత రెడ్డి, ఓబుళమ్మ, మండల అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్‌పర్సన్ నిర్మలమ్మ, సర్వేయర్ రఘు బాబు, రీసర్వే డీటీ విజయకుమార్, వీఆర్వో సాయి, గ్రామ సర్వేయర్ ఓబుళపతి పాల్గొన్నారు.

8 నుంచి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీ

బెళుగుప్ప: మండలంలోని బెళుగుప్ప తండాలో జూన్ 8 నుంచి రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న బంజారా సేవాలాల్ క్రికెట్ మెగా టోర్నమెంట్ పోస్టర్లను శుక్రవారం తహసీల్దార్ ఈశ్వరయ్యశెట్టి, ఎస్ఐ రామకృష్ణయ్య విడుదల చేశారు. జూన్ 6 వరకూ ఎంట్రీ ఫీజు చెల్లించి జట్టు పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునన్నారు.విన్నర్ జట్టుకు రూ.50,116, రన్నర్ జట్టుకు రూ.25,116 నగదులతో పాటు జ్ఞాపికలను అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు నాగరాజు(6301007973), శ్రీకాంత్ (6304204637), రవినాయక్ '9666502873'ను సంప్రదించాలన్నారు.